క్లుప్తంగా

రోడ్ల మరమ్మతు చేయించాలని వినతి



ఎంపీతో మాట్లాడుతున్న నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాల బీటీరోడ్లు, లింక్‌రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరుతూ పలువురు నాయకులు శనివారం హైదరాబాద్‌లో ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డిని కలిసి వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

పెన్‌పహాడ్ : మండలంలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి గంటల ప్రాతిపదికన బోధించుటకు ఫిజిక్స్ ఎంఎస్సీ, బీఈడీ, టెట్ అర్హత సాధించిన అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోడి లింగయ్య తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 24న మోడల్ స్కూల్‌కు సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన సూచించారు.

వాచ్‌మన్ పోస్టుకు..

తిరుమలగిరి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో డే వాచ్‌మన్ (మహిళ) పోస్టు ఖాళీగా ఉందని, ఈ పోస్టు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తులను ఈ నెల 22వ తేదీ నుంచి 24వ తేదీలోపు మండల విద్యా వనరుల కేంద్రంలో అందజేయాలని కోరారు. ఈ పోస్టుకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి 25 నుంచి 55 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని సూచించారు.

పత్తి పంట పరిశీలన



పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

తిరుమలగిరి : మాలిపురం గ్రామానికి చెందిన రైతు దూలం సోమయ్య గత నెల ఒకటో తేదీన కలుపు మందు కొనుగోలు చేసి పత్తి చేనుకు పిచికారీ చేశాడు. అయితే పత్తి చేను పూర్తిగా దెబ్బతిన్నది. ఈ విషయమై బాధిత రైతు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో వ్యవసాయ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు శనివారం ఆ పత్తి పంటను పరిశీలించారు. దీనిపై పూర్తి విచారణ జరిపి జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేస్తామని, రైతుకు న్యాయం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏడీఏ బాలు, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్, ఆదర్శ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామేల్‌ను కలిసిన నాయకులు

అర్వపల్లి : కోడూరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిశారు. తిమ్మాపురం–సంగెం రహదారి విస్తరణ పనులకు రూ.32కోట్లు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయినందున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, నాయకులు మారోజు బ్రహ్మచారి, సామ సతీష్‌రెడ్డి, నిద్ర సంపత్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో 11కేవీ లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో ఆదివారం అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ రమేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని, దీనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

హామీలు అమలు

తిరుమలగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని వంద శాతం అమలు చేస్తుందని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు అన్నారు. శనివారం 8వ వార్డులో లబ్ధిదారులకు ఎల్‌పీజీ సిలిండర్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.సంధ్య, మాణిక్యమ్మ, సుకన్య, రేణుక పాల్గొన్నారు.

వెనకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

నూతనకల్ : వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల నోడల్ అధికారి ధరావత్ శివయ్య అన్నారు. శనివారం చిల్పకుంట్ల ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ బాణాల సంధ్య, ఉపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న అధికారి

అధ్వానంగా అంతర్గత రహదారులు

- పలు గ్రామాల్లో వర్షాలకు చిత్తడిగా మారుతున్న వీధులు
- గుంతలు ఏర్పడి నిలుస్తున్న మురుగు
- సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని కోరుతున్న ప్రజలు



రాజుతండాలోని ప్రధాన వీధిలో నిలిచిన నీరు



మల్యాతండాలోని వీధిలో..

చివ్వెంల : మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు లేకపోవడంతో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. వీధుల్లో గుంతలు ఏర్పడి నీరు నిలుస్తోంది. ముఖ్యంగా మండంలోని వాల్యతండా, పాశ్యానాయక్‌తండా, బద్యాతండా, ఎర్రసూర్యాతండా, రోళ్లబండ తండా, మల్యాతండా, వెంకట్‌తండా, రాజుతండా, పాండ్యానాయక్‌తండా, మోదిన్‌పురం తదితర గ్రామాల్లోని అంతర్గత దారులు గుంతలు పడి బురదమయంగా ఉండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

చిన్న వర్షానికే చిత్తడి..

మండల పరిధిలోని గ్రామాల్లో రోడ్లు చిన్న వర్షానికే చిత్తడవుతున్నాయి. ప్రజలు వీధుల్లో కనీసం కాలి నడకన కూడా వెళ్లలేకపోతున్నారు. వీధుల్లోని గుంతల్లో మురికి నీరు చేరుతోంది. ఎండకాలంలో దుమ్ము, వర్షాకాలంలో బురదతో సహవాసం చేయాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

కొరవడిన మురుగు కాలువల నిర్వహణ..

పులితండా, జయరాం గుడితండా, లక్ష్మణ్‌నాయక్ తండా, అక్కలదేవిగూడెం, గుంపుల, బి.చందుపట్ల, ఐలాపురం, గాయంవారిగూడెం గ్రామ పంచాయతీల్లో మురుగు కాలువల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. మురుగు నీరంతా రోడ్లపైకి చేరుతోంది. దీంతో దుర్వాసన వస్తుండడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లోని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించాలని, డ్రెయినేజీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుతున్నారు.

తండాలో సీసీ రోడ్లు నిర్మించాలి

తండాలోని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించాలి. వర్షాకాలం వస్తే గ్రామంలోని వీధుల్లో వర్షపు నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నాం. మురుగు నీరు నిలవ్వడంతో ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయి. డ్రెయినేజీల నిర్వహణ సరిగా లేకపోవడంతో దుర్వాసన వస్తోంది. అధికారుల స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– శ్రీను, మల్యాతండా

అధికారులకు విన్నవించాం

గ్రామంలోని కొన్ని విధుల్లో సీసీ రోడ్లు వేయాలని అధికారులుకు విన్నవించాం. చిన్నపాటి వర్షాలకే వీధుల్లోని రోడ్లన్ని బురదమయంగా మారుతున్నాయి. వీధుల్లో గుంతలు ఏర్పడి మురుగునీరు నిలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– శ్రీనివాస్ నాయక్, రాజుతండా

బాలల చట్టాలపై విద్యార్థినులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న శోభారాణి

తిరుమలగిరి : విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పు రావాలని, ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా భవిష్యత్ కార్యాచరణ చేసుకోవాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ ఎ.శోభారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు బాలల చట్టాలు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కందుకూరి మంగ మాట్లాడారు. పిల్లలు మంచి ఆహారం తీసుకొని పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి ఆర్.సుశ్మిత, ఉపాధ్యాయురాలు కవిత, వాణిశ్రీ, కళావతి, ఇందిర, యశోద, శిరీష, సంతోష పాల్గొన్నారు.

టౌన్ లెవల్ ఫెడరేషన్ సభ్యులపై చర్యలు తీసుకోవాలి



మున్సిపాలిటీ ఎదుట ధర్నా చేస్తున్న రిసోర్స్ పర్సన్‌లు

సూర్యాపేట : టౌన్ లెవల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు వెన్న కవిత, సంఘం సభ్యురాళ్లు ప్రియదర్శని, భాగ్యమ్మలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రిసోర్స్ పర్సన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట శనివారం రిసోర్స్ పర్సన్స్(ఆర్పీలు) సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తీసుకున్న పొదుపు సంఘం డబ్బుల నిమిత్తం రికవరీకి వెళ్తే పదేళ్లుగా లెక్కలు చూపించకుండా లేనిపోని నిందలు మోపి తమను తొలగించాలని జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు ప్రతి 3 సంవత్సరాలకు ఒక్కసారి మారాల్సి ఉండగా ఒక్కరే పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని వాపోయారు. అరకొర వేతనాలతో కుటుంబం గడవని పరిస్థితి నెలకొందని, అలాంటి మాపై నిందలు మోపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తమపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు కోతి పద్మ, కోల మంగ, బీబీ, మంత్రాల పద్మ, గోనె విజయమ్మ, కప్పల పద్మ, నూర్జహాన్, రెహానా, లక్ష్మీప్రియ, రజినీ, నాగమణి, రాణి, కట్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ



ఆత్మకూర్(ఎస్) : ఏనుబాముల పాఠశాలలో స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని ఏనుబాముల ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షల స్టడీ మెటీరియల్‌ను శనివారం విద్యార్థులకు పంపిణీ చేశారు. నవంబర్‌లో జరిగే ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావడానికి టీపీయూఎస్ సూర్యాపేట జిల్లా శాఖ–యూత్ ఫర్ సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాతులోతు ధారాసింగ్, పాఠశాల చైర్మన్ కుమ్మరికుంట్ల అరుణ, టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ల దేవరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటాచారి, నాగార్జున, ఉమ, ఉపాధ్యాయులు భరణి కుమార్, శ్రీనివాస్, ఝాన్సీ, మహాలక్ష్మి, వెంకన్న, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



నూతనకల్‌లో..

దాతల సహకారం సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షర ఫౌండేషన్ సారథ్యంలో యాస శృతి సహకారంతో 8వ తరగతి విద్యార్థులకు అందించిన స్టడీ మెటీరియల్‌ను ఆయన పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే స్కాలర్‌షిప్ టెస్టులకు ఈ స్టడీ మెటీరియల్ దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, ముప్పాని కృష్ణారెడ్డి, పంజాల రాములు, మోతీలాల్, శ్రీనివాస్, సోమయ్య, వసంతరాణి, మహబూబా, మాధవి, స్వాతి, భాను, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

'మాట మార్చిన ప్రభుత్వం'

తుంగతుర్తి : ఎన్నికల ముందు కౌలుదారులకు, రైతులందరికీ రైతుభరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మాట మార్చిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటి కొండ సీతయ్య అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు, రైతులు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, శ్రీనివాస్, వెంకన్న పలువురు నాయకులు, తదితరులు ఉన్నారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : డీటీఎఫ్‌తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సాధ్యమని రాష్ట్ర కౌన్సిలర్ దశరథరామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు వెంకటేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద భాస్కర్ అన్నారు. శనివారం పెన్‌పహాడ్ మండలంలోని వివిధ పాఠశాలల్లో డీటీఎఫ్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని, సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేస్తూ, వెంటనే పీఆర్సీ ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధి కారి నకిరేకంటి రవి, బొల్లెద్దు నరేందర్, షేక్ ఉమర్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విజయకుమారి, నాగమణి, రాజ్యలక్ష్మి, స్నేహలత, నరేష్, ప్రదీప్, వనజ, పిచ్చిరెడ్డి, గోవర్ధనచారి పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న అవునూరి మధు

నాగారం : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు వేముల పెద్ద లింగయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అవునూరి మధు అన్నారు. శనివారం డి.కొత్తపల్లి గ్రామంలో వేముల పెద్ద లింగయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అవునూరి మధు మాట్లాడారు. సారా వ్యతిరేక పోరాటంలో లింగయ్య కీలక పాత్ర పోషించాడని కొనియాడారు. డి.కొత్తపల్లిలో యానాల చంద్రారెడ్డి వారసత్వాన్ని అందిపుచ్చుకొని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని అన్నారు. మొదటగా జెండాను ఆవిష్కరించి, గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందురు సాగర్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, న్యూడెమోక్రసీ నాయకులు బయ్యం లింగయ్య, యానాల సుధాకర్‌రెడ్డి, సంపెట కృష్ణమూర్తి, దందోలు ధనుంజయ్య, నాతి ఉప్పలయ్య, కాసం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న కోట గోపి

మద్దిరాల : ఎర్రజెండా పోరాటంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. శనివారం పోలుమల్ల గ్రామంలో సీపీఎం మండల నాయకుడు పాతూరి మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేదలపై భారాలను మోపుతోందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని ఆరోపించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అరకొర రుణమాఫీ చేస్తూ రైతులను మోసం చేసిందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మెనిఫెస్టోలో చెప్పినట్లుగా పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, మండల నాయకులు చితిరాల నారాయణ, అచ్చయ్య, వల్లపు వీరస్వామి, మల్లయ్య, రాంబాబు, రేసు వెంకన్న, చంద్రయ్య పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాలలో 'పింక్ డే'



అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం పింక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, టీచర్లు గులాబీ రంగు దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. – అర్వపల్లి

దెబ్బతిన్న రోడ్డుకు స్వచ్ఛందంగా మరమ్మతు



రోడ్డుపై మట్టిపోస్తున్న యూనియన్ నాయకులు

అర్వపల్లి : అర్వపల్లి–కొమ్మాల బీటీ రోడ్డు గుంతలు పడి పూర్తిగా అధ్వానంగా మారింది. రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కాసర్లపహాడ్ గ్రామ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డుకు స్వచ్ఛందంగా మరమ్మతు చేశారు. శనివారం అర్వపల్లి నుంచి కాసర్లపహాడ్ వరకు రోడ్డుపై గుంతల్లో మట్టిపోసి తాత్కాలికంగా మరమ్మతులు చేసుకున్నారు. తమ యూనియన్ ఆధ్వర్యంలో విరాళాలు వేసుకొని రోడ్డును బాగు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొబ్బలి యాదగిరి, కొలిశెట్టి యాదగిరి, కొరివి సాయి, దండుగుల యల్లయ్య, మచ్చ సైదులు, శ్రీను, బి.వీరమల్లు, బి.నరేష్, పి.సుందరి, సీహెచ్.సత్యనారాయణ, బుచ్చిరాములు, సంజీవ పాల్గొన్నారు.

సూర్యాపేటలో వర్షం.. జలమయమైన రోడ్లు





జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. సుమారు గంట పాటు వర్షం కురవడంతో ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. – సూర్యాపేట

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఆత్మకూరులో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల పూర్వవిద్యార్థులు వారిని శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులు తమకు విద్యను బోధించిన తీరును గుర్తుచేసుకున్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

తిరుమలగిరి : తిరుమలగిరిలో బస్ డిపో సాధన కోసం ఈ నెల 25న జరిగే విస్తృత స్థాయి సమావేశం కరపత్రాలను శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. బస్ డిపో సాధన సమితి కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడారు. బస్ డిపో సాధన కోసం అన్ని గ్రామాల ప్రజలు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌కే.పాషా, వేల్పుల లింగయ్య, హన్మంతు, రమేష్, యాదగిరి, లింగయ్య, యాకయ్య, రమేష్, కొండయ్య పాల్గొన్నారు.

దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యం



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న వరుణ్‌రావు

తుంగతుర్తి : దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యమని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశంలోనే ఏ పార్టీకి లేని సభ్యత్వాలు బీజేపీకి ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, గాజుల మహేందర్, నారాయణదాసు నాగరాజు, పూసపల్లి శ్రీనివాస్, మదిపెద్ది వెంకన్న, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

తిరుమలగిరి : కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలి సంఘం, పూలే అధ్యయన వేదిక, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం చేనేత సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీదేనని కొడియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, కొత్తగట్టు మల్లయ్య, రాంప్రభు, రాములు, సోమనారాయణ, సోమకృష్ణ, మధు, రవి, శేఖర్, ఉపేందర్, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, సోమయ్య, మల్లయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలి

అర్వపల్లి : పిల్లలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోడూరు యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు ఇట్టమల్ల అశోక్ కోరారు. శనివారం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో మాట్లాడారు. పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ రమణమ్మ, ఉపాధ్యాయులు ఎల్.రాంసింగ్, సిద్ధి జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా సంజీవ్ కుమార్

తిరుమలగిరి : అనంతారం మోడల్ స్కూల్ నూతన ప్రిన్సిపల్‌గా డాక్టర్ సంజీవ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కార్గో సేవలు ప్రారంభం

మద్దిరాల : టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ విభాగానికి చెందిన కార్గో పీసీసీ పాయింట్‌ను మద్దిరాల మండల కేంద్రంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రీజనల్ అధికారి రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉయ్యాల గణేష్ పాల్గొన్నారు.

మైక్‌సెట్ బహూకరణ

మద్దిరాల : గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గట్టికల్ గ్రామానికి చెందిన రాచకొండ సైదులు అతడి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శనివారం రూ.6వేల మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది సైదులును సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం షరీఫ్ ఉన్నీసా బేగం, ఉపాధ్యాయులు కృష్ణవేణి, భిక్షం, ప్రభాకర్, శ్రీను, నాగులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

మద్దిరాల : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలను తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ వీరన్నలు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాములు నాయక్, ప్రధానోపాధ్యాయుడు తండు నారాయణగౌడ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, వెంకన్న, రజిత, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత

పెన్‌పహాడ్ : భర్త అనారోగ్యంతో మృతి చెందగా తమ చిన్ననాటి స్నేహితురాలికి పూర్వ విద్యార్థులు శనివారం ఆర్థిక సహకారం అందజేశారు. మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన గుండు యాదమ్మ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించింది. తన భర్త మల్లేష్ అనారోగ్యానికి గురై కొన్ని రోజుల క్రితం మృతి చెందగా పూర్వ విద్యార్థులు యాదమ్మ పిల్లల సంక్షేమం కోసం రూ. 80వేల నగదును పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నూతనకల్ : మిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎండీ సిద్దిక్‌పాషా శనివారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఇమ్మారెడ్డి లింగారెడ్డి, ఉపాధ్యాయులు అజయ్ అగర్వాల్, మంగు, డోర్నెస్, చిలకమ్మ, సుస్రిత, ఉన్నిసా బేగం, అరుణ తదితరులు పాల్గొన్నారు.